దశ — మునిచంద్రా! ప్రశస్తమైన ముహూర్త మెప్పుడు లభించునో, అంత వఱకు వేచియుండవలెనా? మాండవ్యసుతానుసరణి మనసుంజనమా?

వసి — రాజేంద్రా! అంతతొందర యేల?

సుమం — మహాప్రభూ! సామంతరాజన్యు లందఱును రావలదా? మీ వియ్యంకుఁడైన జనకమహారాజుగారు రావలదా? అంతగాక ప్రాక్పశ్చిమదక్షిణసముద్రోదకముల నభిషేకము నొనర్పవలయును గదా! వానినైన పరికొనిరావలదా? ఊరంతయు సింగారింపవలదా?

వసి — సుమంత్రా! సముద్రోదకమును సంపాదించుభారము నాపై నుంచుము.

దశ — మంత్రీ! తపశ్శక్తిప్రభావమున గురుపుత్రులవారు సాగరోదక సంపాదన మొనర్చెదరు. నీవు బుద్ధివైభవంబున సమస్తసంభారసన్నాహము నొనర్పవలయును. అతిశీఘ్రముగఁ జేయవలయును. భగవానుఁడా! జనకుఁడు రాఁదగినదే కాని, వారు వచ్చువఱకు నీ శుభము నాఁపియుంచుట శాస్త్రము లేదు. అంత తొందరయేల యని మీరడిగితిరి కావున మనవి చేసికొందును.

గీ. తారలు భయసంభ్రమంబులఁ దనువుతోడ
సభ్రమందుండి పడు ననంఖ్యాకములుగను
మింట మంటలు కాన్పించు నింటిపైని
నేదియో యేడ్పుచప్పుళ్లు వినఁబడుచుండు.

పై రేయి గాంచిన స్వప్నము లిట్టివి.

గీ. మాండవ్యగ్రహాంబు మాలికలతోఁ దగిన
దండములతో మెడఁ జుట్టి ఛాయాగ్రహాంబు
సంతరించుచు వచ్చె; దీని సాహసకృత్యమునను
నిశ్చయముగ మారికి తాఁకె నెఱవుగాదె.

వసి — (తనలో) వ్యయస్థానమందున్న కుజుని మహాదశలో కేత్వంతరమువచ్చినది. దుష్టదినములే వచ్చినవి.

దశ — అదిగాక —

గీ. పూర్ణచంద్రుఁడు రోహిణి పొలుపుఁ దక్క-
యొక్కసారి ధరాపాత మొందినట్టుల
తైలపూరాభిషిక్తగాత్రంబు నేను
గలిగినట్లుగ నొక కల గంటి నేఁడు

వసి — రాజేంద్రా! ఈదుస్స్వప్నదోషనివారణమునకొఱకు శాంతులు చేయించెదను.

దశ — (నవ్వుచు) ఆసన్నమరణమే సర్వోపశాంతులను జేయనున్నది

వహిన్ని వత్తులను, జముదుసే కాల్చునుగాని నానహిన్ని పురమును, పురజనులను, భూపాలుని—సగర్వాంకకముగ దహింపఁజేయదు. కైకేయీ! కైకేయీ! వట్టి మొద్దు. త్రెంచికొఁబోయి యున్నావు.

(కైకేయి నిద్రించుచున్నది)

కైకేయీ! కైకేయీ! ఇగో! ఇక్కడ హాయిగా నిద్రించుచున్నది. సఖీ-సఖి (లేపుచున్నది).

కైక—(లేచి కనులు నులిమికొని) మంథరా!

మం—కైకేయీ! ఊరంతా ఉత్సవముగ నుండ నీవు స్తిమితముగ నిద్రించుచుంటివా! ఊరంత సంతసించి నాటకములు ఆడుచుండ నీ వప్పుడే భోజనముచేసి పక్కఁజేరితివా? గాత్రమునకు నావ నేత్రముల యందు దీపాలవెలుగు ప్రకాశించుచుండ, నీ నేత్రముల కంధకారమా? నీ కన్న బిడ్డ మహోత్సవము నేల చూడఁదలఁచుకొనలేదు? నీ చెవులెట్టు మంగళధ్వనుల నేల వినదలఁచుకొనలేదు?

కైక—ఏమహోత్సవము! నేను వినలేదు. చూడలేదు. సుమా!

మం—అలాగా! నీవు మాటలేక కనులు మూసికొంటి వనుకొంటిని. నీవు విన లేక యూపుల మూగిత వనుకొంటిని. నీవు మనసున నాలోచింపలేక నైముఱచి నిద్రించిత వనుకొంటిని.

కైక—అలాగుకాదు నే నేమియుఁ గనలేదు. వినలేదు.

మంథ—కన్ను లున్నందుల కిప్పుడైన వానిని కృతార్థములఁ జేసికొనరాదా? శ్రవణము లున్నందుల కిప్పుడైన వానిని బాధనములుగఁ జేసికొనరాదా? ఇటురా! దేహ మశాశ్వతము. ఇంత వేడుక నీవు చూడవు మాతువా! లేదో ఇటురా! ఈ మాపు తవకయొద్ద నిలిచి చూడుము. (అట్లు చేయుచున్నారు.)

కైక—ఆహా! ఇంత వేడుక జరుగుచున్న ఈసర్వజనానందమునకుఁ గారణ మేమైయుండునో?

మంథ—కైకేయీ! నీకుఁ బరిహాస మేల? ఎఱుఁగనట్లే నటించుచుంటివి? ఎంతిగడుసుదానవు!

కైక—నిజముగా నే నెఱుఁగను. నన్ను విశ్వసింపదగును.

మంథ—చాలు! ఈమాటలకేమి! మహారాజుగారి మూఁడవభార్యవు; ముద్దుల యిల్లాలవు; మురిపెములు గనివి. నీకే తెలియుపోవు టెట్లు? అటు చూడు భరతుని సుగుణపుంజమువలె నా దీపగణ మెటుల ప్రకాశించుచున్నదో? భరతుని ప్రతాప రేఖలు దివి నాక్రమించు వైఖరిఁ జేకజువ్వ లెట్లుప్పరమున కెగురుచున్నవో? భరతుని యశశ్చంద్రికవలె—

కైక—భరతుని పే రెత్తుచున్నావు; మేనమామయింటినుండి వాఁడు వచ్చుచున్నాఁడా యేమి? అందులకు జను లీ వేడుకను చేయుచున్నారా?

దీని జేరి, పంటచేని. గొడసలివా
గునను నాదుగొంతుగోయు నెపుడో.

(నేపథ్యమున) ఎప్పుడో నా? ఇప్పుడే.

దశ:- ఆహా ఏమి అమంగళవాక్యము? (ఆలోచించి) కైకేయి యిక్కడ కెప్పుడు వచ్చినదన నే నొనరించిన ప్రశ్నమునకిది యుత్తరము గాబోలు. ఇక్కడ కామె రాలేదని యనుకొనుచున్నాను. వచ్చియు వెళ్లినదా? వచ్చుసరికి నే నిచ్చట లేకుండుటచే నాపై కోపము వచ్చినదని నే నూహింతును. మరల క్రోధాగారమున కామె ప్రవేశించెనా యేమి?

గీ. అస్మదీయాన్వవని తారుడాలయంబు
తెల్లవాడయ్యెగాని యీ యింటి స్తంభ
లక్క దాన్యు చెట్టినదియు? యీ లయన కాపు
రంబు నెలకు సిరువదినంబు లిటనె

అయ్యో! కోపభవన మనుమాట తలంపునకు రాగానే గుండెలు చెదరుచున్నది హా! కైకేయి! నీ క్రోధమందిరమే నాకు ప్రాణసంకటమందిరము సుమా! అదిగో! యీ మందిరద్వారమున పుష్పములు క్రింద జల్లబడియున్నవి. కోపాగారమున రత్నభూషణాలంకారములను ప్రసూనములను బలాత్కారముగ నూడం బెఱికి భూమిపై నామె పడవైచి యుండెను. ఓహో మహారాజా!

గీ. నెలంత లలితామలో మిమ్ము నేడు గొట్టె
జెలికిఁ గోపము నామీఁద, శిక్ష మీకు
గలిగె. నిందిరామందిరాలంకరణముగ
నిటులు పరిమళపుష్పజాలము ధరిత్రి బడె.

గీ. కలికి కలకలనగువ్రుసుండు బుల్కొనపురె
గుండె లదరి నోరు సుదుముకొందు; నిప్పు
కొలిమి పొలములు గుగుపలను పిగ నెమల
నెతురు గడ; నిశ్చయము మిక బ్రతుక లేను.
నాకి రాసియున్నను, దన్నినను, మ
ఱింత బుజ్జగింపుల నూఱడించి, దాని
కౌఁగిలింపఁగవలెఁ గష్టకలనమైన,
భయగలితఘోటి కాలు చేపట్టినటుల.

రామ — (చిరునగవుతో) తమ్ముఁడా లక్ష్మణా!

గీ. ఏను నీకంటె బెద్దనుగాన భక్తి
నాయెడలఁ జూపినావు సంతోసము నిండెఁ
గాని నాకంటెఁ బెద్దలౌ ఘనులయెడల
ద్విగుణభక్తిని నీవు చూపింపవలదె ?

గీ. మాత, తండ్రి, యొజ్జ, [illegible]మనవులమగు
తి మని పలికితి నీవు, కత్తిని వహించి
ముందు పర్వెత్తె పెనుకనే సంగదలింపఁ
దమ్ముఁడా ! యిది శాంతి[illegible]మె నీకు?

(కౌగిలించుకొనును.)

ల — పెద్దలయెడల ఘనులయెడల నేను భక్తిని గనబరుపలేదని మీరు సెల విచ్చితిరి. పరమకోపశీలురై, యత్యంతకాముకులై స్వభావయగు భార్యవలలోఁ దగిలి, యైహికసుఖలోలుండై, [illegible] కొడుకును [illegible] పెద్దతనమునకు ఘనతకు లక్షణమా ? అంతతో నూరకుండక [illegible] నిక్కపొసగఁగల జ్యేష్ఠపుత్రులైన మహానుభావులరగు మిమ్ముల [illegible] యూరుపేరు లేని భరతుని సింహాసనముపై కెక్కించుట కంగీకరించుట పెద్దతనమునకు ఘనతకు లక్షణమా ?

రాము.— తమ్ముఁడా ! శాంతుఁడవుగము.

గీ. సతికి వశుఁడౌట ఘనతకు సంజ్ఞ కాదు
పెద్దకొడుకును నెత్తిపైఁ బెట్టుకొనుటె
గౌరవమునకు జిహ్నంబు గాదు, సత్య
మును వదలకున్కి ముఖ్యలాంఛనము సుమ్ము.

గీ. నన్నుఁ బ్రాణముగా నెన్నుకొన్న తండ్రి
నన్నుఁ బట్టభద్రునిఁ జేయనున్న తండ్రి
సత్యవాక్యరక్షకై తృణప్రాయముగఁగ
విడుచు టెంతటిఘనతయో తలఁపరాదె ?

భరతపట్టాభిషేకోత్సవమున కాతఁ
డౌ ననుట నిత్యసత్యావననైకదీక్ష
చేతనేకాని స్త్రీలోలతాతరళిత
చిత్తసంతతమోహంబుచేతఁ గాదు.

వసి — (తనలో)

సీ. తల్లులను తండ్రియును గురుభక్తిముఁ దఱుంచి
ప్రేమెక్కుటని లోకసంగ్రహము కొఱకేటులు
పలికితివి గాని సృష్టికంతటిధనవిదూర
పగవిదానందమానసపంబ్రిహ్మ నీరానె.

కౌస — నాతండ్రీ! నిన్నాఘర్వ్యనాపమ్మ వదలి యిప్పుడే పోవఁదలచితివా? అయ్యయో! నాయనా! నాయనా! తీరని నిర్భాగ్యము మా కెంతకాలమువరకురా తండ్రీ! నీకు మావస్తువులేమయిన పెక్కు ఱసే తీరా!

రామ — అమ్మా! నాకొఱకు వస్తువును కటాక్షించిన సంతోషపూర్వకముగ గ్రహింతును.

దశ, కౌస — నాయనా! ఏపది?

కైక — (లోనికేగి) రాష్ట్రము గఁదోలు!

రామ — ఒక్క నారబట్టి.

దశ, కౌస — హరిహరీ! హా హరీ! (ఏడ్తురు.)

కైక — (వెంటనుండకు నడచి) ఇదిగో! నీవు కోరిన వల్కలము నీకొఱకు భద్రపఱచియుంటిని. శీఘ్రముగ ధరించి పొమ్ము.

రామ — (వస్త్రముల కన్నుల కద్దుకొని) అమ్మా మహాప్రసాదము. (నమస్కరించును.)

దశ, కౌస — అయ్యో! రామా! రామా! (ఏడ్తురు.)

రామ — సీ. ఈతనువు మిత్రమనసాధనం బిద్దె తెండ్రి
గా రోసఁగిరి కేవల పరాధార మైన
దీని నీ విచ్చితివి తల్లి! దీనికంటెఁ
బ్రియతరం బైనవస్తు వీ పృథివిఁ గలదె?

గీ. రాముఁ డనునొక యైక్ష్వాకరాజు భువిని
గలఁ డఁటంచును ముందు రాఁ గలుగుజనులు
బలుకఁదగియున్న యట్టి మత్ప్రథితకీర్తి
నీవలననె రావలయును నిజముతల్లి!

తల్లులారా! గురువర్యా! తండ్రి! వస్త్రమును ధరించి వత్తును. సెల వొసఁగుఁడు. (నిష్క్రమించును)

కౌస — (గుండె ల్కొట్టుకొని) ఇఁక నేమున్నది? ఇఁక నేమున్నది?

కుత్తుక లొత్తిదలంటఁగోసెదరు మాతల్లి;
　　రామచంద్రుని బాసి బ్రతుకఁగలరె
"ముద్దులు ముద్దులు మా" యందుఁ బలుకుఁడి,
　　బుజ్జగించుఁడీ; దైన్యభాషణముల
మోహవ్యాక్షేపముల నెత్తి త్రొక్కుఁడీ; పదముల
　　భక్తితోఁ బాగింపబడుఁడి; కడుపు
గీ. మంటదీఱ వగదీఱ నొక్కమాఱు గొంతు
లెత్తిపిల్లుపు నేడ్వుఁడీ; యొకపుడు
సరసవాక్కతికంటె నిమ్ముకటసాంధు
కార్తికునదయాపాత్రమై యలరుఁజుండి

[నేపథ్యమున] రామభద్రా! రామచంద్రా! మమ్ముఁ బాలించువా రెవరు? మిమ్ము విడిచి బ్రతుకఁగలమా? మమ్మెవ్వరి కప్పగింతువు? రక్షించు రక్షించు.

రామ—జనులారా?

గీ. ఎవఁడు తనరాజ్యమును నాకు నీయఁ దలఁచి
వచ్చెనో? యెవఁడు వైరాగ్యవైభవుండో?
ఎవఁడు జనరంజనచణసమిద్ధగుణుఁడో?
యట్టి నా తమ్మునికి మిమ్ము నప్పగింతు.

భర—హరిహరీ! హరిహరీ ఎంత ప్రారబ్ధము తటస్థించెను! ఇంతేనా! జనులారా ఊరకుంటిరా? ఇక చెప్పువారెవ్వరు లేరా? అందఱును రామసన్నిధిని మౌనులే యయిరా? నా పాప మింతేనా జగదవనకౌశాంద్రుఁడయిన శ్రీరామచంద్రు డుండ, నిర్భాగ్యుఁడైన భరతుఁడు సింహాసనమునఁ గూర్చుండవలసినదేనా? (ఏడ్చుచు) ఓ సుమంత్రుఁడా నీవేమైన మాయన్నగారికిఁ జెప్పరాదా?

సుమం—వత్సా! ఊఱడిల్లుము.

భర—ఊఱడిల్లుదును, సంపూర్ణముగ శాంతినొందుదును. ఆ కుశాస్తరణమును తెచ్చి యిక్కడ దయయుంచి పఱుపుము.

సుమం—అదేల?

భర—నేనే తెచ్చుకొందును, నీ శ్రమ యేల?

(తాను తెచ్చుకొని పఱచుకొనును)

గీ. అశనమును మాని యుంపానాన్న విడచి
పంచపవమానచలనంబు బందుచేసి

